

మెదడుకు.. మేత!

# కరెంట్ మీటర్

**1** ప్రపంచ చలనచిత్ర రంగంలో ప్రతిష్ఠాత్మకమైన 96వ ఆస్కార్ అవార్డుల్లో ఉత్తమ చిత్రం సహా ఏడు పురస్కారాలను గెలుచుకున్న హాలీవుడ్ చిత్రం ఏది?

**2** 147 ఏండ్ల టెస్ట్ క్రికెట్ చరిత్రలో 700 వికెట్ల మైలురాయిని దాటిన తొలి పేస్‌బౌలర్‌గా రికార్డు నమోదు చేసిన ఇంగ్లండ్ జట్టు క్రికెటర్ ఎవరు?

**3** మార్చి 9న ముంబయి నగరంలో జరిగిన 'మిస్ వరల్డ్ 2024' పోటీల్లో విజేతగా నిలిచిన చెక్ రిపబ్లిక్ సుందరి ఎవరు?

**4** భారతదేశంలోనే మొట్టమొదటి.. నదీ గర్భంలో నిర్మించిన మెట్రో రైలు మార్గం మార్చి 6న ప్రారంభమైంది. దీన్ని ఏ నగరంలో, ఏఏ స్టేషన్ల మధ్య నిర్మించారు?

**5** ఇటీవల కేంద్ర సాహిత్య అకాడమీ 2023 సంవత్సరానికి అనువాద రచనలకు పురస్కారాలను ప్రకటించింది. వీటిలో తెలంగాణకు చెందిన రచయితకు కూడా పురస్కారం దక్కింది. ఆయన ఎవరు? ఏ రచనకు?

**6** ఒకే క్షిపణితో వివిధ లక్ష్యాలపై అణ్వాయుధాలతో దాడిచేసే మల్టిపుల్ ఇండిపెండెంట్‌లీ టార్గెటబుల్ రీ-ఎంట్రీ వెహికిల్ (ఎంఐఆర్‌వీ) సాంకేతికతతో భారతదేశం మార్చి 11న అగ్ని-5 క్షిపణిని విజయవంతంగా పరీక్షించింది. ఈ పరీక్ష మిషన్ పేరేంటి?

**7** పాకిస్తాన్‌లోని పంజాబ్ ప్రావిన్స్ మంత్రిగా మార్చి 6న ఓ సిక్కు నేత ప్రమాణ స్వీకారం చేశారు. 1947లో దేశ విభజన తర్వాత పాకిస్తాన్ పంజాబ్‌లో మంత్రిగా ప్రమాణం చేసిన తొలి సిక్కు మతస్థుడిగా వార్తల్లో నిలిచిన ఆ నాయకుడు ఎవరు?

**8** భారత నావికా దళ అధిపతి అడ్మిరల్ ఆర్. హరికుమార్ ఇటీవల లక్షదీవులలో ఐఎన్ఎస్ జటాయు పేరుతో నౌకాదళ స్థావరాన్ని ప్రారంభించారు. రామాయణంలో జటాయువు పేరిట నిర్మించిన ఈ స్థావరం ఏ దీవిలో ఉంది?

**9** అమెరికా ఆధ్వర్యంలోని సైనిక కూటమి 'నార్త్ అట్లాంటిక్ ట్రీటీ ఆర్గనైజేషన్-నాటో'లో కొత్తగా 32వ సభ్యదేశంగా ఏ దేశానికి ఆమోదం లభించింది?

**10** తొలిసారిగా గర్భస్రావాన్ని రాజ్యాంగ హక్కుగా గుర్తిస్తూ ఇటీవల ఓ ఐరోపా ఖండ దేశం చట్టం చేసింది. ఆ దేశం ఏది?



















## జవాబులు

1. క్రిస్టఫర్ నోలన్ దర్శకత్వం వహించిన ఓపెన్ హైమర్
2. జేమ్స్ అండర్సన్
3. క్రిస్టినా పిజ్కోవా
4. కోల్‌కతా మెట్రోలో భాగంగా, హౌరా–ఎస్ప్లనేడ్ స్టేషన్ల మధ్య
5. నాగరాజు సురేంద్ర (ఎలనాగ), 'గాలిబ్ నాటి కాలం' పేరుతో వచ్చిన అనువాద రచనకు
6. మిషన్ దివ్యాస్త్ర
7. సర్దార్ రమేశ్ సింగ్ అరోరా
8. లక్షదీవుల్లోని మినికాయ్ దీవిలో
9. ఐరోపా ఖండానికి చెందిన స్వీడన్‌కు
10. ఫ్రాన్స్